క్లుప్తంగా

ప్రజాతీర్పును గౌరవిస్తున్నా..



కౌంటింగ్ హాల్ నుంచి వెళ్లిపోతున్న పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్: అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గం నుంచి విజయం సాధించిన తుమ్మల నాగేశ్వరరావుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, వాటిని స్పోర్టివ్‌గా తీసుకుని ముందుకుపోతానని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి పాలన అందిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. తన విజయాన్ని కాంక్షిస్తూ ఇప్పటి వరకు పనిచేసిన బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

నేలకొండపల్లి: పాలేరులో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఆ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బ్రహ్మయ్య ప్రకటించారు. ఇన్నాళ్లు తమకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

షాడోల వల్లే కందాళ ఓటమి..

నేలకొండపల్లి: పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ఓటమికి ప్రధాన కారణం ఆయన పక్కన ఉన్న షాడోల వల్లేనని మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గెలుపొందిన శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

సోనియమ్మ రుణం తీర్చుకున్న ప్రజానీకం



సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకున్నారని రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీఎస్ఐడీసీ మాజీ డైరెక్టర్ జంజిరాల రాజేశ్ అన్నారు. ఆదివారం సంఘ కార్యాలయం కమాన్‌బజార్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ మాయమాటలతో మోసం చేయడానికి వచ్చినప్పటికీ ప్రజలు వారి మాటలు తిప్పికొట్టారన్నారు. కామా అశోక్, జోషి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి లేని పాలనకే ఓటు

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్రంలో అవినీతి లేని, ప్రజాస్వామ్యయుతమైన పరిపాలన కావాలని ప్రజలు బలంగా కోరుకున్నందునే తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి చెందినదని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయం సాధించిన అభ్యర్థులందరికీ అభినందనలు, హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలని వామపక్షాలు కోరుకున్నట్లుగా కొత్తగూడెం నుంచి కూనంనేని సాంబశివరావు ఎన్నిక కావడం హర్షణీయమన్నారు. గత రెండు ఎన్నికలలోలాగే మూడోసారి కూడా బీఆర్ఎస్‌ను ఖమ్మం జిల్లా ప్రజలు తిరస్కరించారన్నారు. సీపీఎం అభ్యర్థుల విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు, డబ్బు, మద్యం, కులం, మతం, మహా ప్రవాహాలను దాటుకుంటూ వచ్చి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ మారిన వారికి కలిసొచ్చింది...

రఘునాథపాలెం: మండలంలో వివిధ పదవుల్లో ఉన్నవారు ఎన్నికలు సమయాన పార్టీ మారడం.. మారిన పార్టీ అధికారంలో రావడం వారికి కలిసొచ్చినట్లయింది. అప్పటి వరకు బీఆర్ఎస్‌లో ఉన్న ఎంపీపీ భూక్యా గౌరి, రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాతా రఘురాం, చింతగుర్తి ఎంపీటీసీ మాలోత్ లక్ష్మి, రఘునాథపాలెం, గణేశ్వరం, మల్లేపల్లి తదితర పంచాయతీల సర్పంచ్‌లు, ఇతర నాయకులు ఎన్నికలకు కొద్ది రోజుల ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పటి వరకు అధికార పార్టీలో పదవులతో కొనసాగిన వారు పార్టీ మారడంతో మళ్లీ అధికారం తమకు అనుకూలంగా కలిసొచ్చిందని చెప్పొచ్చు.

నగరంలో సినిమాలు

తిరుమల	యానిమల్
వినోద	యానిమల్
సాయిరాం	అధర్వ
ఆదిత్య	ఆది కేశవ
శ్రీనివాస	కలింగ్ సహస్ర
సుందర్	బ్రీత్

- ఖమ్మంగాంధీచౌక్

ప్రతి రౌండ్‌లోనూ తుమ్మలే..

- 23 రౌండ్లలో ఖమ్మం నియోజకవర్గ ఓట్ల లెక్కింపు పూర్తి
- 49,381 ఓట్ల మెజారిటీతో పువ్వాడపై తుమ్మల గెలుపు



తుమ్మలకు హారతి ఇస్తున్న కుటుంబసభ్యులు

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంసహకారనగర్: గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి ఫలితాలు ఆదివారం వెల్లడయ్యాయి. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు చేపట్టారు. తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించిన అధికారులు 8.30 గంటల నుంచి ఈవీఎంల ఓట్లను రౌండ్‌కు 16 టేబుల్స్‌పై లెక్కింపు చేపట్టగా.. 23 రౌండ్‌లలో కౌంటింగ్‌ను పూర్తి చేశారు. తొలి రౌండ్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌పై కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పైచేయి సాధిస్తూ వచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు 1,36,016 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌కు 86,635 ఓట్లు వచ్చాయి. ఇక జనసేన అభ్యర్థి మిర్యాల రామకృష్ణకు 4,040 ఓట్లు రాగా, సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్‌కు 1,940 ఓట్లు రాగా, నోటాకు 1,925 ఓట్లు వచ్చాయి.

అభ్యర్థులకు ఓట్ల వివరాలు(రౌండ్ల వారీగా)..

రౌండ్	తుమ్మల నాగేశ్వరరావు	పువ్వాడ అజయ్‌కుమార్	మెజారిటీ
1.	5,992	5,537	455
2.	4,252	3,005	1,247
3.	5,678	5,646	32
4.	8,163	4,227	3,936
5.	7,062	4,327	2,735
6.	7,025	4,374	2,651
7.	6,042	3,197	2,845
8.	5,722	3,410	2,312
9.	5,141	2,790	2,351
10.	5,428	2,579	2,849
11.	5,512	2,556	2,956
12.	5,533	3,172	2,361
13.	5,655	3,932	1,723
14.	4,869	3,790	1,079
15.	5,824	3,977	1,847
16.	4,898	4,452	446
17.	6,732	4,423	2,309
18.	5,618	4,482	1,136
19.	6,231	4,436	1,795
20.	5,591	3,564	2,027
21.	6,034	3,578	2,456
22.	7,010	3,899	3,111
23.	1,503	553	950

ఖమ్మంలో ఎవరికెన్ని..?

ఖమ్మం మయూరిసెంటర్: ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 3,22,996 ఓటర్లు ఉండగా.. 2,30,724 ఓట్లు పోలయ్యాయి. అందులో నోటాకు 1,925 ఓట్లు పోలయ్యాయి. పోటీ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలిలా ఉన్నాయి. తుమ్మల నాగేశ్వరరావు(కాంగ్రెస్) 1,36,016 ఓట్లు, పువ్వాడ అజయ్‌కుమార్(బీఆర్ఎస్) 86,635 ఓట్లు, మిరియాల రామకృష్ణ(జనసేన) 4,040 ఓట్లు, యర్రా శ్రీకాంత్(సీపీఎం) 1,940 ఓట్లు, అంతోని సురేష్(ఇండిపెండెంట్) 1,176 ఓట్లు, అజయ్‌కుమార్ అన్నబత్తుల(ఇండిపెండెంట్) 997 ఓట్లు, అయితగాని శ్రీనివాసరావు(బీఎస్పీ) 619 ఓట్లు, ఇన్నపనూరి దుర్గ(ఇండిపెండెంట్)527 ఓట్లు, కుక్కల నాగమణి(ఏడీఆర్‌పీ)272 ఓట్లు, పాల్వంచ రామారావు (ఫార్వర్డ్ బ్లాక్)83 ఓట్లు, బత్తుల నగేశ్(సోషలిస్ట్ పార్టీ) 39 ఓట్లు, రామల స్వరూప(ఇండిపెండెంట్) 51 ఓట్లు, రొడ్డ శివయ్య (డీబీపీ)44 ఓట్లు, వికాస్ మందడపు(యుగతులసి) 69 ఓట్లు, శైలజ కాటేపల్లి(పిరమిడ్ పార్టీ)132 ఓట్లు, షాబ్‌నామ్(రిపబ్లికన్ పార్టీ)152 ఓట్లు, సునిల్ ఝెచ్చు(వీఆర్‌పీ) 362 ఓట్లు, కుక్కల అజయ్‌ఆర్థిక్(ఇండిపెండెంట్)102 ఓట్లు, గడికందుల సత్యనారాయణ(ఇండిపెండెంట్)45 ఓట్లు, గుర్రం సత్యనారాయణ(ఇండిపెండెంట్) 66 ఓట్లు, లిక్కి కృష్ణారావు(బీఎల్‌పీ)51 ఓట్లు, గుంటి నాగరాజు(ఇండిపెండెంట్) 54 ఓట్లు, షేక్ జమీన్(ఇండిపెండెంట్) 21 ఓట్లు, ఎస్.సురేష్‌కుమార్(ఇండిపెండెంట్) 34 ఓట్లు లభించాయి. అదేవిధంగా నజీమాబేగం (ఇండిపెండెంట్) 31 ఓట్లు, బానోత్ ప్రసాద్(ఇండిపెండెంట్)22 ఓట్లు, ఎం.శ్రీనివాస్(ఇండిపెండెంట్) 25 ఓట్లు, ఎం.అర్జున్ రాజు(ఇండిపెండెంట్) 22 ఓట్లు, అన్వర్(ఇండిపెండెంట్)45 ఓట్లు లభించగా.. ఆర్.రవికుమార్(ఇండిపెండెంట్) 134 ఓట్లు, బి.లక్ష్మణాచారి(ఇండిపెండెంట్) 229 ఓట్లు, సీమ రాంబాబు(ఇండిపెండెంట్) 264 ఓట్లు, నోటాకు 1,925 ఓట్లు లభించాయి.

రఘునాథపాలెంలో కాంగ్రెస్ హవా..

రఘునాథపాలెం: ఖమ్మం నియోజక వర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆధిక్యం సాధించారు. మండలంలో మొత్తం 39,822 మంది ఓట్లకు గాను తుమ్మల నాగేశ్వరరావు 18,767 ఓట్లు సాధించగా.. బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌కు 15,956 ఓట్లు వచ్చి తుమ్మలపై 2,811 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పోస్టల్ బ్యాలెట్‌లోనూ తుమ్మల హవా కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీ మెజారిటీ వస్తుందని ఆశించిన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రావడం శోచనీయం. మేజర్ పంచాయతీలుగా ఉన్న గ్రామాల్లో సైతం కాంగ్రెస్ ఆధిక్యం సాధించింది.

'తుమ్మల' విజయంతో స్తంభాద్రి ఆలయంలో పూజలు

ఖమ్మంగాంధీచౌక్: తుమ్మల నాగేశ్వరరావు విజయం సాధించిన సందర్భంగా ఆదివారం రాత్రి నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో(గుట్ట) ఆలయ భక్తబృందం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్త బృందం ప్రతినిధులు మాజీ అధ్యక్షుడు తూములూరి లక్ష్మీనరసింహారావు, ప్రతినిధులు బి.సారయ్య, కొత్త రాజేశ్వరరావు, సత్యంబాబు పాల్గొన్నారు.

ఇది ప్రజా విజయం..

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణలో అవినీతి, అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ వేర్వేరు ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థులను గెలిపించిన ఓటర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సీపీఐ, కాంగ్రెస్ పొత్తును ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలు స్వాగతించారని, రెండు పార్టీల పరస్పర సహకారం ఇంతటి భారీ విజయానికి కారణమైందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయానికి కారణమైన సీపీఎం, కాంగ్రెస్, టీడీపీ, టీజేఎస్ పార్టీల కార్యకర్తలు, నాయకులతో ప్రజా సంఘాల నాయకులకు సీపీఐ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు.

భట్టికి ఘన స్వాగతం...



భట్టికి హారతి పడుతున్న మల్లు నందిని

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం కౌంటింగ్ కేంద్రం నుంచి మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌లు ఓపెన్‌టాప్ జీపులో ర్యాలీగా ఖమ్మంకు చేరుకున్నారు. తొలుత ఖమ్మం క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌కు వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌తో కలిసి చేరుకున్న భట్టి విక్రమార్కకు ఆయన సతీమణి నందిని మంగళహారతితో స్వాగతం పలికారు. భట్టి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడకు చేరుకుని పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం భట్టిని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

కాంగ్రెస్‌కు కంచుకోట కామేపల్లి..

కామేపల్లి: ఇల్లెందు నియోజకవర్గంలో కామేపల్లి మండలం కాంగ్రెస్‌కు కంచుకోటగా మరోసారి నిలిచింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా ఉందని భావించినప్పటికీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 17,824 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థికి 9,508 ఓట్లు పోలైనవి. మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల్లో కూడా కాంగ్రెస్ పార్టీకే ఆధిక్యం వచ్చింది. పొన్నేకల్ 170, బర్లగూడెం 791, గరిడేపల్లి 151, గోవింద్రాల 687, నెమలిపురి 707, పింజరమడుగు 554, కొమ్మినేపల్లి 248, బండిపాడు 68, కొత్తలింగాల 299, పాతలింగాల 612, తాళ్లగూడెం 315, జోగ్గూడెం 39, ఊట్కూర్ 340, కామేపల్లి 716, కెప్టెన్‌బంజర 163, మద్దులపల్లి 184, లాల్యాతండా 285, ముచ్చర్ల 511, జాస్తిపల్లి 758, సాతానిగూడెం 330, బాసిత్‌నగర్ 388 చొప్పున కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సాధించింది.

'నిరంకుశ విధానాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు'

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కడం, అంతులేని అహంకారం, దురహంకారంతో అప్రజాస్వామిక విధానాలు అనుసరించడం, నిరంకుశ, అవినీతికర విధానాల ఫలితంగా నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం వలన ఏర్పడిన అసంతృప్తితోనే ఓటర్లు బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు పరాజయం, పరాభవం ఇచ్చారని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వయంగా కేసీఆర్‌నే ఒక చోట ఓడించడం ప్రజలలో తీవ్రంగా ఏర్పడిన తీవ్ర నిరసనకు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంల మ్యాచ్ ఫిక్సింగ్ వలన, హైదరాబాదీయులలో భయం, భ్రమలు కల్పించడం వల్లే ఆ మాత్రం సీట్లలోనైనా బీఆర్ఎస్, బీజేపీలు గెలిచాయని అన్నారు. ఈ కూటమి ప్రజా వ్యతిరేక కూటమిగా రానున్న కాలంలో కూడా ఉంటుందని ప్రజలు గమనంలో ఉంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును మతోన్మాద, ఫాసిస్టు, కూటమిపై ప్రజలు ప్రజాస్వామిక కోసం ఇచ్చిన గెలుపుగా భావిస్తున్నామని అన్నారు. ఆ తీర్పును శిరసావహిస్తూ ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామికంగా, లౌకికతత్వంతో, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా వ్యవహరించాలని కోరారు.

'పొంగులేటి'దే రికార్డు మెజారిటీ

- పాలేరులో ఇప్పటి వరకు 16సార్లు ఎన్నికలు
- మెజారిటీలో శ్రీనివాసరెడ్డిదే అత్యధికం

కూసుమంచి: పాలేరు నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి విజేతల వివరాలను పరిశీలిస్తే ఈసారి గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మెజారిటీపరంగా రికార్డు నమోదు చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిపై 57,231 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2016లో జరిగిన ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సుచరితరెడ్డిపై 45వేల మెజారిటీతో గెలుపొందగా అదే రికార్డుగా ఉంది. ఈ ఎన్నికల్లో పొంగులేటి 57,231 మెజారిటీ సాధించడంతో పాత రికార్డు చెరిగిపోయింది.

ఇప్పటి వరకు అభ్యర్థులు సాధించిన మెజార్టీ వివరాలిలా..

సంవత్సరం	విజేత	మెజారిటీ
1962	కత్తుల శాంతయ్య (కాంగ్రెస్)	1,941
1967	కత్తుల శాంతయ్య (కాంగ్రెస్)	7,825
1972	కత్తుల శాంతయ్య (కాంగ్రెస్)	24,552
1978	పొట్టపింజర హుస్సేనయ్య (కాంగ్రెస్)	5,752
1981	సంభాని చంద్రశేఖర్ (కాంగ్రెస్)	4,163
1983	భీమపాక భూపతిరావు (సీపీఐ)	8,289
1985	బాజీ హనుమంతు (సీపీఎం)	968
1989	సంభాని చంద్రశేఖర్ (కాంగ్రెస్)	4,315
1994	సండ్ర వెంకటవీరయ్య (సీపీఎం)	10,156
1999	సంభాని చంద్రశేఖర్ (కాంగ్రెస్)	11,258
2004	సంభాని చంద్రశేఖర్ (కాంగ్రెస్)	23,922
2009	రాంరెడ్డి వెంకటరెడ్డి (కాంగ్రెస్)	5,666
2014	రాంరెడ్డి వెంకటరెడ్డి (కాంగ్రెస్)	21,863
2016	తుమ్మల నాగేశ్వరరావు (టీఆర్ఎస్)	45,200
2018	కందాళ ఉపేందర్‌రెడ్డి (కాంగ్రెస్)	7,669
2023	పొంగులేటి శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్)	57,231

పాలేరులో పొంగులేటి పవర్..

- 22 రౌండ్లలో పాలేరు నియోజకవర్గ ఓట్లు లెక్కింపు పూర్తి
- 55,384 ఓట్ల మెజారిటీతో కందాళపై శ్రీనివాసరెడ్డి విజయం



భారీ కేక్ కట్ చేస్తున్న పొంగులేటి

ఖమ్మంరూరల్: గత నెల 30న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంకు జరిగిన ఎన్నికలకు సంబంధించి ఫలితాలు ఆదివారం వెల్లడయ్యాయి. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు చేపట్టగా.. తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించిన అధికారులు 8.30 గంటల నుంచి ఈవీఎంల ఓట్లను రౌండ్‌కు 14 టేబుల్స్‌పై లెక్కింపు చేపట్టిన అధికారులు 22 రౌండ్‌లలో కౌంటింగ్‌ను పూర్తి చేశారు. తొలి రౌండ్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మెజారిటీ ఓట్లు సాధిస్తూ వచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 1,26,243 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డికి 70,859 ఓట్లు లభించి పొంగులేటిపై 55,384 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించిన పూర్తి వివరాలు రావాల్సి ఉంది.

అభ్యర్థులకు ఓట్ల వివరాలు(రౌండ్ల వారీగా)..

రౌండ్	పొంగులేటి శ్రీనివాసరెడ్డి	కందాళ ఉపేందర్‌రెడ్డి	మెజారిటీ
1.	6,007	3,852	2,155
2.	5,399	2,711	2,688
3.	5,125	3,410	1,715
4.	5,911	3,939	1,972
5.	5,625	3,461	2,164
6.	6,244	3,581	2,663
7.	5,024	2,838	2,186
8.	8,458	3,252	5,206
9.	7,180	2,611	4,569
10.	7,007	2,867	4,140
11.	7,897	3,080	4,817
12.	6,709	4,337	2,372
13.	4,485	2,889	1,896
14.	5,579	3,470	2,109
15.	5,931	3,322	2,609
16.	5,107	3,299	1,808
17.	5,557	3,893	1,664
18.	6,037	4,116	1,921
19.	6,185	3,498	2,687
20.	9,985	4,173	5,812
21.	4,061	2,323	1,738
22.	730	217	513

పాలేరులో ఎవరికెన్ని..?

ఖమ్మంరూరల్: పాలేరు నియోకవర్గంలో మొత్తం 2,36,451 ఓట్లు ఉండగా 2,15,969 ఓట్లు పోలయ్యాయి. అందులో నోటాకు 518 ఓట్లు పోలవగా, 157 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. పాలేరు నియోజకవర్గంలో పలు పార్టీలకు చెందిన అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలిలా ఉన్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి(కాంగ్రెస్) 1,27,820 ఓట్లు, కందాళ ఉపేందర్‌రెడ్డి(బీఆర్ఎస్) 71,170 ఓట్లు, తమ్మినేని వీరభద్రం(సీపీఎం) 5,308 ఓట్లు, అల్లిక వెంకటేశ్వరరావు(బీఎస్పీ) 2,095 ఓట్లు, నున్నా రవికుమార్(బీజేపీ) 1,815 ఓట్లు, కుక్కల నాగయ్య (అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫామ్స్ పార్టీ) 1,080 ఓట్లు, తేజావత్ బాలకృష్ణ (భారతీయ స్వదేశీ కాంగ్రెస్) 90 ఓట్లు, దూలం వెంకటనారాయణ(ప్రజావాణి పార్టీ)199 ఓట్లు, పాపిట్ల రాంమూర్తి(సకల జనుల పార్టీ)108 ఓట్లు, కొమ్మా ప్రసాద్ (దళిత బహుజన పార్టీ)62 ఓట్లు, మట్టి ప్రసాద్(బహుజన్ ముక్తి పార్టీ)113 ఓట్లు, కాంపాటి వెంకటేశ్వర్లు(ఎంసీపీఐ(యునైటెడ్)) 293 ఓట్లు, హలావత్ రామారావు(పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా) 246 ఓట్లు, నెల్లూరి అచ్యుత్‌రావు(ఇండిపెండెంట్) 532 ఓట్లు, అజ్మీరా కిషన్(ఇండిపెండెంట్)545 ఓట్లు, అమరగాని మల్సూర్‌గౌడ్(ఇండిపెండెంట్) 654 ఓట్లు, ఎదరుగట్ల చిట్టిమల్లు(ఇండిపెండెంట్) 169 ఓట్లు, కోనా అమరేందర్(ఇండిపెండెంట్) 678 ఓట్లు, గడ్డం వీరబాబు(ఇండిపెండెంట్) 407 ఓట్లు, గోపోజు రమేశ్(ఇండిపెండెంట్)87 ఓట్లు, తెలగమల్ల రాంబాబు(ఇండిపెండెంట్) 72 ఓట్లు, పసుమర్తి శ్రీనివాస్(ఇండిపెండెంట్) 159 ఓట్లు, పంబా సూర్యనారాయణ(ఇండిపెండెంట్)53 ఓట్లు లభించాయి. అంతేకాక భారీ అశోక్(ఇండిపెండెంట్) 47 ఓట్లు, భూక్యా పార్వతి(ఇండిపెండెంట్) 31 ఓట్లు, భైరవబోయిన శ్రీనివాసరావు(ఇండిపెండెంట్) 65 ఓట్లు, కేసాని మారుతిబాబు(ఇండిపెండెంట్) 488 ఓట్లు, ఇస్లావత్ రవీందర్‌నాయక్(ఇండిపెండెంట్) 60 ఓట్లు, ఇస్లావత్ రాజేందర్(ఇండిపెండెంట్) 66 ఓట్లు, రామసహాయం మాధవిరెడ్డి(ఇండిపెండెంట్) 282 ఓట్లు, లభించగా.. సుంకరి రాంరెడ్డి(ఇండిపెండెంట్)573 ఓట్లు, వాంకుడోత్ తిరుపతినాయక్(ఇండిపెండెంట్) 177 ఓట్లు, హలావత్ శోభన్‌బాబు(ఇండిపెండెంట్) 221 ఓట్లు, అన్నబత్తుల శ్రీనివాస్(ఇండిపెండెంట్) 207 ఓట్లు, షేక్. సిరాజుద్దీన్(ఇండిపెండెంట్) 260 ఓట్లు, గుగులోత్ సురేశ్(ఇండిపెండెంట్) 52 ఓట్లు, మందా సంజీవరావు(ఇండిపెండెంట్) 47 నోటా 518 ఓట్లు లభించాయి.

నేలకొండపల్లిలో కాంగ్రెస్ జోరు..



రాజేశ్వరపురంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నేలకొండపల్లి: మండలంలో ఉన్న మొత్తం 32 పంచాయతీల్లోనూ కాంగ్రెస్ జోరు కొనసాగింది. నేలకొండపల్లి మేజర్ పంచాయతీలో 1,630 లీడ్‌ను కాంగ్రెస్ సాధించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి సొంత గ్రామంలో కాంగ్రెస్‌కు 347 మెజారిటీ సాధించగా.. మండ్రాజుపల్లిలో ఎంపీపీ వజ్జా రమ్య, సీనియర్ నాయకులు నెల్లూరి భద్రయ్య, టీడీపీ నాయకులు సమష్టి కృషి వలన 782 మెజార్టీ సాధించారు. రాజేశ్వరపురం, బోదులబండ, రాయగూడెం, చెరువుమాదారం గ్రామాలలో భారీ ఆధిక్యం సాధించారు. మండలంలోని కోనాయిగూడెం, ముజ్జుగూడెంలో స్వల్ప మెజారిటీని బీఆర్ఎస్ సాధించారు. మండలంలో మొత్తం కాంగ్రెస్‌కు 26,256, బీఆర్ఎస్‌కు 16,316 ఓట్లు లభించాయి. మొత్తం మీద మండలంలో 9,940 ఓట్ల మెజారిటీ సాధించడంతో అన్ని గ్రామాలలో విజయోత్సవ సంబరాలు చేపట్టారు.

మొదటిసారి అసెంబ్లీకి పొంగులేటి..

ఖమ్మంరూరల్: పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మొట్టమొదటిసారిగా అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వెళ్లనున్న నేపథ్యాన భారీ మెజారిటీ సాధించి హ్యాట్రిక్ కొట్టారు. గతంలో వైఎస్సార్‌సీపీ నుంచి ఎంపీగా ఎన్నికైన పొంగులేటి అయిదేళ్లు ఆ పదవిలో కొనసాగగా.. ఈ ఎన్నికల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీకి వెళ్తున్నారు.

తిరుమలాయపాలెంలో పొంగులేటికి ఆధిక్యం

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 9709 ఓట్ల భారీ మెజారిటీ లభించింది. మండలంలో కాకరవాయిలో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డికి స్వల్ప ఆధిక్యం లభించగా మిగతా అన్ని చోట్ల పొంగులేటి ఆధిక్యతను ప్రదర్శిస్తూ వచ్చారు. ఇక ఎమ్మెల్సీ తాత మధుసూధన్ స్వగ్రామమైన పిండిప్రోలులో కాంగ్రెస్ పార్టీ 878 ఓట్ల మెజారిటీ సాధించడం విశేషం.

ఊరూరా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపాయి. ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ నాయకులు నగరంలోని ప్రధాన రహదారులు, గ్రామాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచుకొని, రంగులు చల్లుకుంటూ బాణాసంచా కాల్చారు. అంతేకాక రాజీవ్‌గాంధీ, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు కాంగ్రెస్, టీడీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించగా.. సీపీఐ, వైఎస్సార్‌టీపీ నాయకులు, కార్యకర్తలు ఈ సంబరాల్లో పాల్గొనగా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహించింది. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్: తల్లి స్వరాజ్యమ్మతో పొంగులేటి



కామేపల్లి: జోగ్గూడెంలో నృత్యాలు చేస్తున్న దృశ్యం



ఖమ్మంక్రైం: నగరంలో కాంగ్రెస్ శ్రేణుల జోష్



బాణాసంచా కాలుస్తున్న కార్యకర్తలు



కూసుమంచి: కూసుమంచిలో..



ఖమ్మంరూరల్: కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నేలకొండపల్లి: విజయోత్సవ ర్యాలీ..



తిరుమలాయపాలెం: పిండిప్రోలులో..



ఖమ్మంఅర్బన్: 15వ డివిజన్‌లో..